ఆరోగ్యంపై శ్రద్ధతోనే దీర్ఘకాల చురుకుదనం

❖ డీజీపీ సీవీ ఆనంద్



దశ, హైదరాబాద్ : క్రీడా గాయాలు, క్యాన్సర్ చికిత్స, ప్రమాదాల అనంతరం వచ్చే నొప్పులకు సకాలంలో సరైన చికిత్స, నొప్పి నిర్వహణ అవసరమని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. జూబ్లీహిల్స్ నందిహిల్స్‌లో త్రైవ్ పెయిన్ క్లినిక్ వెల్‌నెస్ అండ్ మోర్‌ను ఎంపీ డీకే అరుణతో కలిసి ప్రారంభించారు. చిన్ననాటి నుంచే ఆరోగ్యంపై శ్రద్ధ పెడితే వయసు పెరిగినా చురుకుగా ఉండొచ్చన్నారు. నొప్పి నిర్వహణతో పాటు ఫిజియోథెరపీ, రిహాబిలిటేషన్, కన్జర్వేటివ్ థెరపీలను క్లినిక్‌లో అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సమతుల ఆహారం, వ్యాయామం, ఫిజియోథెరపీతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వైద్యులు సూచించారు.

నాంగూడ చెరువులో గణేశ్ నిమజ్జనాలు ప్రశాంతంగా పూర్తి

❖ 204 గణనాథుల నిమజ్జనం..



దశ, అబ్దుల్లాపూర్‌మెట్: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఇనాంగూడ చెరువులో గణేశ్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన 204 వినాయక విగ్రహాలను ఇనాంగూడ చెరువులో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో పూర్తయింది. అధికారులు, పోలీసులు చేపట్టిన ఏర్పాట్లతో భక్తులు సజావుగా నిమజ్జనాలు నిర్వహించారు.

తార్నాక చింతల్ బస్తీలో గణేష్ నిమజ్జన వేడుకలు; బిఆర్ఎస్ నాయకులకు ఘన సన్మానం



దశ ఓయూ: తార్నాకలోని చింతల్ బస్తీలో చింతల్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మార్కెట్ డైరెక్టర్ పి. వేణుగోపాల్ రెడ్డి, BRSKV సికింద్రాబాద్ ప్రెసిడెంట్ ఎ.పరశురామ్,నాయకులు సిహెచ్.మనోహర్,భిక్షపతి, టి. కృష్ణ, వెంకట్‌లను బస్తీ వాసులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.అనంతరం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి,బస్తీప్రజల కోలాహలం నడుమ నిమజ్జన శోభాయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బస్తీయువకులు,ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని పత్రికా శైలిలో కుదించి, ప్రధాన అంశాలకు ప్రాధాన్యమిస్తూ ఇలా



❖ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిదాయకం

❖ భూమి, భుక్తి, వెట్టి విముక్తి కోసం ఆమె పోరాటం చిరస్మరణీయం: కలెక్టర్ నారాయణ రెడ్డి

దశ, రంగారెడ్డి ప్రతినిధి : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమనిజిల్లాకలెక్టర్‌సి.నారాయణరెడ్డిఅన్నారు.శనివారం రంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 131వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తికోసం, వెట్టి చాకిరీ విముక్తికోసం ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆమె పోరాట స్ఫూర్తితో తెలంగాణ సాయుధ రైతాంగ ఉద్యమం బలోపేతమైందని, తద్వారా పేదలకు భూమి పంపిణీ జరిగే పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ఐలమ్మ వంటి మహనీయుల సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర బీసీ ఫ్రంట్ చైర్మన్ జి. మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ అణచివేతను ఎదుర్కొంటూనే ప్రజల హక్కుల కోసం ఐలమ్మ ధైర్యంగా పోరాడారని తెలిపారు. పాలకుర్తి ప్రాంతంలో కౌలుకు భూమి తీసుకుని వ్యవసాయం చేస్తూ, తన పంటను దోపిడీ చేసేందుకు ప్రయత్నించిన దొరలను ఎదిరించి హక్కుల కోసం పోరాడిన వీరవనితగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఆమె నేటి తరానికి దిక్సూచిగా నిలిచిన స్ఫూర్తిదాత అని పేర్కొంటూ, యువత సామాజిక చైతన్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి శివ ఆశిష్ సింగ్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కేసు రామ్, రజక సంఘం నాయకులు అజయ్, దశరథ్, శ్రీరాములు, వడ్డెర సంఘం నాయకులు వరికుప్పల సుధాకర్, బీసీ వెల్ఫేర్ హాస్టల్ అధికారులు, బీసీ సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండ ఆంజనేయులు, బీసీ సంఘం నాయకులు అచ్చన నరసింహ, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

❖ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకం: చైర్‌పర్సన్ పావని రమేష్ గౌడ్

దశ, చౌటుప్పల్: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 1.30 గంటలకు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పావని రమేష్ గౌడ్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు, పోరాట పటిమ భావితరాలకు స్ఫూర్తిదాయకమని ఆమె పేర్కొన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది 'వీరనారి చాకలి ఐలమ్మకు జోహార్లు' అంటూ నినాదాలు చేశారు.

కార్యక్రమంలో కౌన్సిలర్లు చింతల ఉమామహేశ్వరి సాయిలు, బుడ్డ సురేష్, మహమ్మద్ హస్ను భాయ్, కోఆప్షన్ సభ్యుడు బాబా షరీఫ్, నాయకులు దేప రాజు, ఉడుగు రమేష్, బత్తుల దాసు పాల్గొన్నారు. మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ఓ అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ దీప, జూనియర్ అకౌంటెంట్ మహేష్, శ్రీనాథ్, డబ్ల్యూఓ వినీల, ప్రవళిక, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు నివాళులర్పించారు.

ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి: మల్క కొమరయ్య



దశ ఓయూ: భూస్వామ్య, నిరంకుశ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య కొనియాడారు. ఐలమ్మ జయంతి సందర్భంగా బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదలు, రైతులు, మహిళల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, పట్టుదల ఆదర్శమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆమె చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు ఐలమ్మ జీవితం ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఐలమ్మ పేరుతో ఏర్పాటు చేసిన మహిళా విశ్వవిద్యాలయంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. యూనివర్సిటీ సమస్యలను పరిష్కరించి, దేశంలోనే ఆదర్శ మహిళా విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐలమ్మ ఆశయాలను ఆచరణలోకి తీసుకురావడమే ఆమెకు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ ఎంపీ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గ్రామీణ ఉపాధి 40 శాతం పతనం

❖ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి: బూర నర్సయ్య గౌడ్

దశ, హైదరాబాద్: తెలంగాణలో గ్రామీణ ఉపాధి అవకాశాలు గణనీయంగా తగ్గాయని బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ఆరోపించారు. 2024-25లో 1,222.87 లక్షలుగా ఉన్న పనిదినాలు 2025-26లో 731.63 లక్షలకు తగ్గాయని, ఇది దాదాపు 40 శాతం పతనమని పేర్కొన్నారు. ఇదే సమయంలో 100 రోజుల పని పూర్తి చేసిన కుటుంబాల సంఖ్య 92,688 నుంచి 23,228కు పడిపోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 2026-27లో గ్రామీణ ఉపాధి పథకానికి రూ.95,692.31 కోట్లను కేటాయించిందని, తెలంగాణకు రూ.3,825.31 కోట్ల మధ్యంతర కేటాయింపు జరిగిందని బూర నర్సయ్య గౌడ్ తెలిపారు. జూలై 27 నాటికి రాష్ట్రానికి రూ.1,263.41 కోట్ల తొలి విడత మదర్ శాంక్షన్లు జారీ అయ్యాయని పేర్కొన్నారు. ఉపాధి హామీని 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచడంతో పాటు శాశ్వత ఆస్తుల నిర్మాణం, జల సంరక్షణ, గ్రామీణ జీవనోపాధి మౌలిక సదుపాయాలకు కేంద్రం ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. DBT, డిజిటల్ మానిటరింగ్ ద్వారా పారదర్శకతను బలోపేతం చేసినట్లు తెలిపారు.

వర్షాభావం, కరువు పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలో గ్రామీణ ఉపాధి అవకాశాలను తగ్గించకుండా మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అర్హులైన ప్రతి గ్రామీణ కుటుంబాన్ని నమోదు చేసి, అవసరమైన వారికి జాబ్ కార్డులు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జల సంరక్షణ, కరువు నివారణ పనులను పెద్దఎత్తున చేపట్టడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన వాటాను ఎలాంటి జాప్యం లేకుండా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. "కేంద్రం నిధులు, విధానాన్ని ఇచ్చింది.. తెలంగాణ ప్రభుత్వం ఉపాధి కల్పించాలి" అని బూర నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు.

తుర్కయంజాల్‌లో గణేశ్ నిమజ్జనం వివాదం.. ఉద్రిక్తత



❖ మాసబ్ చెరువు వద్ద ఆందోళన.. పోలీసుల లాఠీఛార్జ్

దశ, తుర్కయంజాల్: రంగారెడ్డి జిల్లా ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని తుర్కయంజాల్ మాసబ్ చెరువు వద్ద గణేశ్ నిమజ్జనం సందర్భంగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. బీఎన్ రెడ్డి నగర్‌కు చెందిన 'బాలగంగాధర తిలక్ యూత్' ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడి నిమజ్జనం సందర్భంగా వివాదం తలెత్తింది. విగ్రహాన్ని పూర్తిగా నీటిలో నిమజ్జనం చేయకుండా సగానికే వదిలేశారని ఆరోపిస్తూ యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిమజ్జనం అసంపూర్తిగా ముగించడంతో తమ మనోభావాలు దెబ్బతిన్నాయని పేర్కొంటూ మాసబ్ చెరువు వద్ద ఆందోళనకు దిగారు. పోలీసులు సర్దిచెప్పేందుకు ప్రయత్నించినప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో ఉద్రిక్తత నెలకొంది. దీంతో పోలీసులు లాఠీఛార్జ్ చేసి ఆందోళనకారులను చెదరగొట్టారు. లాఠీఛార్జ్‌లో పలువురు యువకులకు గాయాలయ్యాయని బాధితులు తెలిపారు. విగ్రహాన్ని సక్రమంగా నిమజ్జనం చేయాలని కోరినందుకు తమపై పోలీసులు దాడి చేయడంతో పాటు దుర్భాషలాడారని వారు ఆరోపించారు. లాఠీఛార్జ్ అనంతరం యువకులు నాగార్జునసాగర్ రహదారిపైకి చేరుకుని 'ఎన్ఎన్‌యూఐ జిందాబాద్' అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. దీంతో సాగర్ హైవేపై కొద్దిసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు అక్కడికి చేరుకుని నిరసనకారులను చెదరగొట్టి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అనంతరం మాసబ్ చెరువు వద్ద పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.



పల్లవి ఇంజినీరింగ్ కాలేజీలో ఘనంగా ముగిసిన జాతీయ సెమినార్

AI, సూపర్ కంప్యూటింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్‌పై విద్యార్థులకు అవగాహన.

దశ, పెద్ద అంబర్ పేట : పల్లవి ఇంజినీరింగ్ కాలేజీ (UGC అటానమస్)లో AICTE VAANI ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహించిన జాతీయ సెమినార్ శనివారం ఘనంగా ముగిసింది. సెప్టెంబర్ 24 నుంచి 26 వరకు 'అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్: సూపర్ కంప్యూటింగ్, AI అండ్ క్వాంటమ్ కంప్యూటింగ్ - క్యాటలిస్ట్ ఫర్ వికసిత్ భారత్ 2026' అంశంపై కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈ సెమినార్ నిర్వహించారు. కార్యక్రమంలో విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, సాంకేతిక రంగ ప్రముఖులు పాల్గొని విద్యార్థులకు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై అవగాహన కల్పించారు. డా. ఎం.డి. మహబూబ్ బాషా, డా. ఎస్.ఐ. ఖాన్, డా. షేక్ ఫిరోజ్, డా. ఎ. సాయి హరీష్, డా. బుడాటి అనిల్ కుమార్, డా. అశోక్ జి. మతాని తదితరులు వివిధ అంశాలపై ప్రసంగించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సూపర్ కంప్యూటింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్‌తో పాటు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, వాటి వివిధ రంగాల్లో అనువర్తనాలపై నిపుణులు వివరించారు. ముఖ్యంగా ఆరోగ్య రంగంలో ఏఐ టూల్స్ వినియోగం, పరిశ్రమల్లో సాంకేతిక పరిజ్ఞానం ప్రాధాన్యత వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పల్లవి ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్, డైరెక్టర్ డా. జె.బి.వి. సుబ్రహ్మణ్యం మార్గదర్శకత్వంలో కార్యక్రమం నిర్వహించారు. సీఎస్ఈ విభాగం ప్రొఫెసర్, హెచ్ఓడీ డా. నవీన్ కుమార్ కోకోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ఆర్గనైజింగ్ ఫ్యాకల్టీ, విద్యార్థి కోఆర్డినేటర్లు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. మూడు రోజుల సెమినార్ ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు పరిశ్రమ నిపుణులతో నేరుగా మమేకమై ఆధునిక సాంకేతికతలపై విలువైన జ్ఞానం పొందే అవకాశం లభించింది. సెమినార్ విజయవంతంగా ముగియడంతో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు నిర్వాహకులను అభినందించారు.

ఇండియాలో డాక్టర్ చదువు , విదేశాల్లో సేవలు

- ప్రపంచంలో అత్యధిక డాక్టర్లు తయారయ్యేది భారత్ లోనే
- ఏట 15 వేల మందికి పైగా డాక్టర్లు తయారు
- ఇందులో 12,000 మంది విదేశాలలో ఉద్యోగాలు
- 3000 మంది పట్టణాలలో, నగరాలలోసినిమాలు
- మరి గ్రామాలలో చూసేది ఎవరు?
- 80 కోట్ల మంది ప్రజలు గ్రామాల్లో నివాసం
- అగోమ గోచరంగా భారత గ్రామీణ ప్రజానికం
- దేశంలో డాక్టర్ తయారయ్యడానికి ప్రభుత్వం పెట్టే ఖర్చు 50 లక్షలు

తాండూర్ దశ ప్రతినిధి: ప్రపంచంలో అత్యధిక డాక్టర్లు తయారయ్యాయి ఒకే ఒక దేశం భారతదేశం. ప్రతి సంవత్సరం 15 వేలకు పైగా మంది డాక్టర్ పట్టా పుచ్చుకుంటున్నారు. వీళ్ళందరూ డాక్టర్లు అవుతున్నారు. కానీ భారత్ లో కాదు! అవును ఇది నిజమే ఇది అక్షరాల సత్యం. ఇటీవల కాలంలో ప్రభుత్వం చేపట్టిన గరంకాలలో మరియు సర్వేలలో ఇవే విషయాలు వెళ్లడయ్యాఈ. భారతదేశంలో 15 వేల మందికి పైగా డాక్టర్ పట్టా పుచ్చుకుంటున్నారు ఇది ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉండడం కరివించదగిన విషయమే. కానీ వీళ్లంతా డాక్టర్ కోర్సు పూర్తి చేసుకున్న తర్వాత ఉద్యోగాలు మాత్రం విదేశాలలో చేస్తున్నారు. అంటే సేవలు మాత్రం ఇతర దేశాలలో చేస్తున్నారన్నమాట. మన దేశంలో చదివి విదేశాలలో ఉద్యోగాలు చేయడమే ఇప్పుడు దేశంలో ప్రశ్నార్థకంగా మారింది. ఈ విధానం పోవాలి దేశంలోనే తప్పనిసరిగా ప్రతి ఒక్కరు సేవలు అందించాలని ప్రజల ఆలోచన. ప్రభుత్వాలు కూడా విదేశాలకు డాక్టర్లను వెళ్లకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. దేశంలోని గ్రామీణ ప్రజలకు సేవలు చేసే అవకాశం మరియు తప్పనిసరిగా చేయవలసింది ఆలోచన డాక్టర్లు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

80 కోట్ల గ్రామీణ భారతం

భారతదేశంలో 2026 నాటి జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో సుమారుగా 6.5 లక్షల గ్రామాలు ఉన్నాయి. ఇందులో 80 కోట్ల మంది ప్రజలు గ్రామాలలో నివసిస్తున్నారు. 50 కోట్ల మంది పట్టణాలకు దూరంగా నివసిస్తున్నారు. వీరందరికీ సరైన వైద్యం అందడం చాలా కష్టంగా ఉంటుంది. వీళ్ళందరికీ ఎంబిబిఎస్ చేసిన డాక్టర్లు అందుబాటులో ఉండరు. తుమ్మచినా దగ్గు వచ్చినా చూడడానికి గ్రామాలలో చిన్న చిన్న డాక్టర్లు మాత్రమే ఉంటారు. కానీ పెద్ద సర్జరీలు కానీ పెద్ద రోగాల బారిన పడినప్పుడు గ్రామీణ ప్రజలు ఎక్కడికి పోవాలో అర్థం కాక చూసే వాళ్లు లేక చిటికెల పడుతున్నారు. గ్రామాలలోని ప్రజలు సాధారణంగా వ్యవసాయం చేస్తుంటారు. అనుకోకుండా పాము కరిచిన తేలు కరిచిన హాస్పిటల్ కి వెళ్లడానికి కానీ సరైన సమయంలో అందుబాటులో డాక్టర్లు వాళ్లకు ఉండరు. అలాంటి పరిస్థితుల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఏటా 12,000 మంది విదేశాలలో సేవలు

మనదేశంలో అత్యధికంగా డాక్టర్లు తయారు అవుతున్నారు రెండవ స్థానంలో అమెరికా ఉంది. ప్రతి సంవత్సరం 15,000 మంది డాక్టర్ పట్టా పుచ్చుకున్న ఇందులో 90 శాతం మంది విదేశాలలో ఉద్యోగాలు చేస్తున్నారు. మిగతా 10 శాతం మంది మాత్రమే భారత దేశంలోనే వివిధ నగరాలలో పట్టణాలలో ఉద్యోగాలు చేస్తున్నారు. మరి గ్రామాలలో ఎవరు ఉండడం లేరు. మారుమూల గ్రామాలలో ఒక్క ఎంబిబిఎస్ డాక్టర్ కూడా ఇప్పటివరకు ఒక్క హాస్పిటల్ పెట్టి అక్కడ సేవలు అందించడం లేరు. అత్యధిక సమస్యలు కూడా గ్రామాల ప్రజలకే ఉంటాయి. కానీ వాళ్లకి డాక్టర్లు అందుబాటులో ఉండరు.

ఒక డాక్టర్ కి 50 లక్షల ప్రభుత్వం ఖర్చు

భారతదేశంలో ఒక వ్యక్తిని డాక్టర్ని తయారు చేయడానికి ప్రభుత్వం 50 నుంచి 80 లక్షల రూపాయల వరకు ఖర్చు చేస్తుంది. ఇంత భారీ మొత్తంలో ఖర్చు చేసిన ప్రయోజనం ఉండలేక పోతుంది దానికి కారణం సొంత దేశంలో చదువులు చదివి విదేశాలలో ఉద్యోగాలు చేయడమే. దీన్ని ప్రభుత్వం నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భారతదేశంలో డాక్టర్ చదువు పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ భారత దేశంలోనే కనీసం పదేళ్లపాటు సేవలు చేసేటట్టుగా ప్రభుత్వం కఠిన నిబంధనలు తీసుకురావాలని గ్రామీణ ప్రజలు కోరుకుంటున్నారు. ఇంత ఖర్చులు పెట్టి చదివించిన విదేశాలలో సేవలు చేయడం వల్ల గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

గ్రామాలలో ఎంబిబిఎస్ డాక్టర్లు సేవలు చేయాలి



భారతదేశంలో 6.5 లక్షల గ్రామాలు ఉన్నాయి ఈగ్రామాలలో 80 కోట్ల మంది ప్రజలు నివసిస్తున్నారు. ఇందులో 70 కోట్ల మంది వ్యవసాయం జీవనాధారంగా కొనసాగుతుంది.వీళ్ళందరూ అనేక ప్రమాదాల బారిన పెడుతున్నారు. వీరికి అత్యవసర పరిస్థితుల సేవలు చేయడానికి ఎంబిబిఎస్ డాక్టర్లు లేరు. ఇప్పటివరకు భారతదేశంలోని 99% గ్రామాలలో ఒక్క ఎంబిబిఎస్ డాక్టర్ కూడా సేవలు అందించడం లేరు. దయచేసి ప్రభుత్వం డాక్టర్లు కావడానికి అనేకమందికి ఎంతో ఖర్చు చేస్తుంది అలాంటి వ్యక్తులు దేశంలో వలన కనీసం 10 ఏళ్లు గ్రామాలలో సేవలు చేసేటట్టుగా ఆర్డినెన్స్ జారీ చేయాలి.

- కృష్ణవేణి,లైబ్రేరియన్,తాండూర్

చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు



దశ సూర్యాపేట ప్రతినిధి : చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ కె. నరసింహ, ఐపీఎస్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన గొప్ప పోరాట యోధురాలని అన్నారు. సామాజిక అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం, జీవితంలో ఎదురైన ఎన్నో కష్టాలను ధైర్యంగా ఎదుర్కొన్న తీరు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ పోరాట పటిమ, ఆత్మవిశ్వాసం, ధైర్యసాహసాలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని ఎస్పీ తెలిపారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం ఆమె చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఆర్ఐ జానయ్య, ఫింగర్‌ప్రింట్స్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, ఆర్ఎస్ఐ అన్వర్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గణేష్ లడ్డూ వేలంలో అరుదైన హ్యాట్రిక్

- రూ.10,10,116లతో ఆల్‌టైమ్ రికార్డు.. వరుసగా మూడోసారి లడ్డూ దక్కించుకున్న గెంజోటి అరుణ్‌కుమార్



దశ ఓయూ: చింతల్‌బస్తీ-వీర్‌నగర్ ప్రాంతంలో గణేష్ లడ్డూ వేలం ఉత్సాహభరితంగా సాగింది. ఆల్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేలంలో గెంజోటి అరుణ్‌కుమార్ వరుసగా మూడోసారి లడ్డూను దక్కించుకుని అరుదైన హ్యాట్రిక్ సాధించారు. ఈ ఏడాది నిర్వహించిన వేలంలో గణేష్ లడ్డూ రూ.10,10,116లకు విక్రయమై ఆల్‌టైమ్ రికార్డు సృష్టించింది. గత రెండేళ్లుగా లడ్డూను దక్కించుకున్న అరుణ్‌కుమార్.. ఈసారి కూడా విజేతగా నిలిచి వరుసగా మూడోసారి లడ్డూను సొంతం చేసుకున్నారు. దీంతో ఆల్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు, చింతల్‌బస్తీ-వీర్‌నగర్ ప్రాంత ప్రజల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు, స్థానికులు అరుణ్‌కుమార్‌ను ఘనంగా అభినందించారు. గణనాథుని ఆశీస్సులతో అరుణ్‌కుమార్, ఆయన కుటుంబ సభ్యులకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యం,ఐశ్వర్యం,విజయాలు కలగాలని ఆకాంక్షించారు.



గోకుల్‌నగర్‌లో ఘనంగా గణేశ్ లడ్డూ వేలం

- రూ.75 వేలకు లడ్డూను దక్కించుకున్న వెంకటేష్ మడివార్

దశ ఓయూ: గోకుల్‌నగర్‌లో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణేశ్ లడ్డూ వేలం శనివారం కోలాహలంగా జరిగింది. భక్తులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నవేలం పాటలోవెంకటేష్‌మడివార్ రూ.75 వేలతో లడ్డూను దక్కించుకున్నారు. స్వామివారి దివ్య ప్రసాదం లభించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గణనాథుని ఆశీస్సులతో కాలనీ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్రనాయకుడు బండ చంద్రారెడ్డి, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు జె. శ్రీనివాస్, పి. లడ్డు, జి. రాజు, టి. సురేష్, కె. సతీష్‌గౌడ్, వి. వెంకటేష్, యు. నవీన్, పి. రాజు, ఏ. మల్లేష్, న్యాయం రెడ్డి, శ్రీకాంత్, భాస్కర్, సాయి తదితరులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

సూర్యాపేటలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుచే గోమాత మహాత్మ్యంపై ఆధ్యాత్మిక ప్రవచనం.

- విజయవంతం చేయాలంటున్న సూర్యాపేట సేవా, ఆధ్యాత్మిక మిత్ర మండలి అధ్యక్షుడు బొమ్మిడి అశోక్.



దశ సూర్యాపేట ప్రతినిధి : సూర్యాపేట సేవా, ఆధ్యాత్మిక మిత్ర మండలి ఆధ్వర్యంలో అక్టోబర్ 1వ తేదీన ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుచే 'గోమాత మహాత్మ్యం'పై ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మిత్రమండలి అధ్యక్షుడు బొమ్మిడి అశోక్ తెలిపారు. సూర్యాపేటలోని రవి మహల్‌లో సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. శనివారం రవి మహల్‌లో నిర్వహించిన కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ప్రవచన కార్యక్రమం నిర్దిష్ట సమయానికి ప్రారంభమవుతుందని, పట్టణ ప్రజలు, ఆధ్యాత్మికవేత్తలు ముందుగానే సభా వేదికకు చేరుకోవాలని కోరారు. ప్రధాన హాలు నిండిన తర్వాత లోపలికి అనుమతించే అవకాశం ఉండదని తెలిపారు. హాలు నిండిన అనంతరం కింద ఉన్న డైనింగ్ హాలు, బయట ఏర్పాటు చేసే ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా ప్రవచనాన్ని వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాన్ని ప్రత్యక్షంగా వీక్షించాలనుకునే వారు ముందుగానే రవి మహల్‌కు చేరుకోవాలని, ఆలస్యంగా వచ్చి నిర్వాహకులను ఇబ్బందులకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. గోమాత మహాత్మ్యాన్ని వివరిస్తూ అత్యద్భుతమైన ఆధ్యాత్మిక ప్రవచనం సాగనుందని, సూర్యాపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన ఆధ్యాత్మికవేత్తలు, ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బొమ్మిడి అశోక్ కోరారు.కార్యక్రమ నిర్వహణ కోసం అడిగిన వెంటనే రవి మహల్‌ను ఉచితంగా అందిస్తున్న కర్నాటి రవికి, అలాగే A3 యాడ్ ఏజెన్సీ ప్రసన్నకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో సూర్యాపేట సేవా, ఆధ్యాత్మిక మిత్ర మండలి కార్యదర్శి వీరవల్లి విజయశంకర్, కోశాధికారి నూకల శైలేందర్, సభ్యులు కర్నాటి రవి, వాస చంద్రశేఖర్, గుండా సృజన్, బొమ్మిడి సంతోష్, ఇమ్మడి సందీప్, బేతు కిషోర్, కడుదుల రోహిత్, తూముల ప్రవీణ్, బొడ్డు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో జయ విద్యార్థుల హవా



దశ సూర్యాపేట ప్రతినిధి : జాతీయస్థాయిలో నిర్వహించిన A.M.T.I. గణిత ఒలింపియాడ్‌లో జయ పాఠశాలకు చెందిన విద్యార్థులు మూడు లెవెల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రెండవ లెవెల్‌కు అర్హత సాధించారు. A.M.T.I. (Association for Mathematics Teachers of India) - Chennai వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన గణిత ఒలింపియాడ్‌లో 38 మంది విద్యార్థులు రెండవ లెవెల్‌కు అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జయశేఖర్ పాల్ మరియు డైరెక్టర్ బిండి జ్యోతి, జిల్లా విద్యాశాఖ అధికారులను అభినందిస్తూ, జయ విద్యార్థులు ఒలింపియాడ్ ప్రోగ్రామ్ ద్వారా ఈ ర్యాంకులు సాధించగలిగామని తెలిపారు. A.M.T.I.లో ప్రైమరీ లెవెల్ నుంచి 8 మంది, సబ్‌జూనియర్ లెవెల్ నుంచి 14మంది,జూనియర్ లెవెల్ నుంచి 16మంది ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ విద్యార్థులు రెండవ లెవెల్‌లో కూడా ఉత్తమ ప్రతిభను కనబరచుతూ తమ ఉపాధ్యాయ బృందం ఎంతగానో కృషి చేస్తుందని, తమకు సహాయ సహకారాలు అందిస్తున్న తల్లిదండ్రులకు మరియు శ్రేయోభిలాషులకు పాఠశాల కరస్పాండెంట్ కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా పూర్వ స్టేషన్ మాస్టర్ల ఆత్మీయ సమ్మేళనం



- పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్న రైల్వే ఉద్యోగులు.. పాటలు, నృత్యాలతో సందడి



దశ, ఓయూ: జోనల్ రైల్వే ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (జెడ్ఆర్‌టీఐ)లో శిక్షణ పొందిన పూర్వ స్టేషన్ మాస్టర్లు శనివారం రైల్వే కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 600 మంది రిటైర్డ్ స్టేషన్ మాస్టర్లు తరలివచ్చి తమ పాత మిత్రులను కలుసుకున్నారు. ఉద్యోగ జీవితంలో తమతో కలిసి పనిచేసిన సహచరులను కలుసుకుని అప్పటి అనుభవాలను, మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో రైల్వే మాజీ స్టేషన్ మాస్టర్లు వీఎస్ఎస్ ప్రసాద్, జి. శ్రీరాములు, టీఎస్ శ్రీకాంత్, డి. శ్రీనివాస శాస్త్రి, డీఎస్ శాస్త్రి, ఆర్‌వీ శ్రీనివాస్ రావు, పిచ్చయ్య నాయక్, వసంత్ విశ్వనాథన్, సుజా, గీత, మల్లిక తదితరులతో పాటు వందలాది మంది పాల్గొన్నారు.సమ్మేళనంలో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ పాత రోజులను గుర్తు చేసుకున్నారు. కొందరు తమకు ఇష్టమైన పాటలు పాడగా, మరికొందరు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. దీంతో కార్యక్రమ ప్రాంగణం ఆనందోత్సాహాలతో నిండిపోయింది. వయసును మరిచి ఉత్సాహంగా పాల్గొన్న మాజీ ఉద్యోగులు తమ స్నేహబంధం ఇప్పటికీ చెక్కుచెదరలేదని చాటిచెప్పారు.1972 డిసెంబర్ 7న ప్రారంభమైన జెడ్ఆర్‌టీఐ రైల్వే సిబ్బందికి శిక్షణ అందించడంలో కీలకపాత్ర పోషిస్తోంది. సెమాఫోర్ సిగ్నలింగ్ విధానం నుంచి ఆధునిక సిగ్నలింగ్, ఎలక్ట్రానిక్ వ్యవస్థలు, సాంకేతిక ఆధారిత శిక్షణ వరకు సంస్థ ప్రస్థానం కొనసాగింది. ఈ సంస్థలో శిక్షణ పొందిన అనేక తరాల రైల్వే ఉద్యోగులు తమ సేవల ద్వారా రైల్వే వ్యవస్థకు విశేషంగా సేవలందించారు. 50 ఏళ్లకు పైగా క్రితం భారత రైల్వేలో ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి సుదీర్ఘ సేవలందించిన రిటైర్డ్ స్టేషన్ మాస్టర్లను ఈ సందర్భంగా ప్రత్యేకంగా సత్కరించారు. తెలంగాణతో పాటు కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి మాజీ స్టేషన్ మాస్టర్లు హాజరై ఈ సమ్మేళనాన్ని మరింత ప్రత్యేకంగా మార్చారు. స్నేహం, సేవ, జ్ఞాపకాల కలయికగా సాగిన ఈసమ్మేళనం తమ జీవితంలో ఎన్నటికీ మరచిపోలేని మధురానుభూతిగా నిలిచిందని పలువురు మాజీ స్టేషన్ మాస్టర్లు ఆనందం వ్యక్తం చేశారు.

ప్రతి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

- బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి



దశ ఓయూ: సంస్కృతి సాంప్రదాయాలతో ప్రతి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి పిలుపునిచ్చారు. వినాయక చవితిని పురస్కరించుకొని తుర్కపల్లి మండలం రుస్తాపురం గ్రామంలో యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణేష్ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గణేష్ చారి, వల్లభోజు నరసింహ చారి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా గణనాథులను ఏర్పాటు చేసుకోవడం చాలా గొప్పతనమన్నారు. వినాయకుని కృపతో దేశ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వల్లందాస్ విగ్నేష్, రమేష్ గౌడ్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ లడ్డును 3 లక్షల 21 వేలకు వేలంలో కైవసం చేసుకున్న బెలిదె శ్రీనివాసులు

- వేదాంత భజన మందిరం ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఘన సన్మానం.



దశ, సూర్యాపేట ప్రతినిధి : శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని వేదాంత బజన మందిరం ఆలయ కమిటీ అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం ఆలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా వేదాంత భజన మందిరం ఆలయంలో నెలకొల్పిన వినాయకుని లడ్డూ ని భానుపురి ఉత్సవ కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన వేలంపాటలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెలిదే శ్రీనివాసులు మూడు లక్షల ఇరవైఒక్క వేల రూపాయలకు దక్కించుకోవడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయనను ఘనంగా సన్మానించి స్వామివారి కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలు ఆయూర్ ఆరోగ్యాలతో వర్ధిల్లాలని తెలిపారు. కార్యక్రమంలో వేదాంత భజన మందిరం ఆలయ కమిటీ అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి నకిరేకంటి నాగరాజు, కోశాధికారి సోమ అశోక్, షీలా శంకర్, సోమ సుమన్, అర్చకులు సింగరాచార్యులు, రాఘవాచార్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు రాచకొండ శ్రీనివాస్, గుండా వెంకన్న, సోమా ప్రవీణ్,కక్కిరేణి ప్రసాద్, ఈగ వెంకటేశ్వర్లు, సోమ సోమేశ్వరరావు, సోమ నరసింహారావు, బిక్కుమల్ల సంతోష్, చల్లా సత్యనారాయణ, కుంచపర్తి రాజశేఖర్, వీరవెల్లి ఉమా, బిక్కుమల్ల సంతోష్ డోగుపర్తిప్రవీణ్, భువనగిరి కృష్ణ, వీర్లపాటి వెంకటేశ్వర్లు, కొత్త వెంకన్న, బెలిదే అంజయ్య, తోట లక్ష్మీ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.